ఈస్టర్ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే అభ్యర్థి శంబంగి

విశాలాంధ్ర-బొబ్బిలి: పట్టణం సిబిఎం చర్చ్‌లో ఆది వారం ఈస్టర్ పర్వదినాన్ని పురస్కరించుకొని నిర్వహించిన ఈస్టర్ వేడుకల్లో ఎమ్మెల్యే అభ్యర్థి శంబంగి వెంకట చిన అప్పల నాయుడు పాల్గొన్నారు. ముందుగా క్రైస్తవ సోదర సోదరీమ ణులకు ఈస్టర్ పండగ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం చర్చ్ లో ఏసుక్రీస్తుకి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఏసుక్రీస్తు ప్రేమ స్వరూపుడు అని, సహనం శాంతిని పంచిన కరుణమయుడు ఎమ్మెల్యే శంబంగి అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే సోదరులు శంబంగి వేణుగోపాల్ నాయుడు, మున్సిపల్ చైర్మన్ సావు వెంకట మురళి కృష్ణ రావు తదితరులు పాల్గొన్నారు.

ఓటుహక్కు పొందేందుకు ఇదే చివరి అవకాశం

ఈనెల 14 లోగా దరఖాస్తు చేయాలి : కలెక్టర్

విశాలాంధ్ర-విజయనగరం : ఓటుహక్కును పొందడానికి ఎన్నికల కమిషన్ మరోసారి అవకాశం కల్పిస్తోంది. ఈ ఏడాది ఏప్రెల్ 1 నాటికి 18 సంవత్సరాలు నిండినవారందరికీ ఓటు హక్కు పొందే అవకాశాన్ని కల్పించడం జరిగింది. ఈ నెల 14వ తేదీలోగా ధరఖాస్తు చేసుకోగలిగితే, త్వరలో జరగనున్న ఎన్నికల్లో ఓటు వేసే అవకాశం పొందవచ్చు.

ఎలా దరఖాస్తు చేయాలి ?

ప్రస్తుతం ఆన్‌లైన్ ద్వారా కొత్తగా ఓటు నమోదుకు, చిరునామా మార్పునకు అవకాశం ఉంది. 18 ఏళ్లు నిండినవారు ఓటర్ హెల్ప్‌లైన్ యాప్, హెచ్‌టిటిపిఎస్‌// విఓటిఇఆర్ఎస్. ఇసిఐ. జిఓవి.ఐఎన్/వెబ్‌సైట్, హెచ్‌టిటిపిఎస్‌// సిఇఓఏపిఎన్‌డిహెచ్‌ఆర్‌ఏ. ఎన్ఐసి.ఐఎన్/ వెబ్‌సైట్ ద్వారా ఫారమ్ 6లో దరఖాస్తు చేయాలి. అలాగే చిరునామా, ఓటు బదిలీ మార్పు కోసం ఫారమ్ 8 ద్వారా ధరఖాస్తు చేయాల్సి ఉంటుంది. వచ్చిన దరఖాస్తులను పదిరోజుల్లో పరిశీలన పూర్తిచేసి, నిర్ణయం తీసుకుంటారు. కొత్తగా ఓటుహక్కు పొందినవారి పేర్లను అనుబంధ జాబితా ద్వారా, అలాగే చనిపోయినవారు, ఆబ్‌సెంటీస్, బదిలీ ఓటర్ల వివరాలను ఏఎస్‌డి జాబితాలో నమోదు చేసి, ఆయా పోలింగ్ కేంద్రాల ప్రిసైడింగ్ అధికారులకు అందజేస్తారు. ఇప్పటికే ఓటు కోసం దరఖాస్తు చేసి, ఓటుహక్కు పొందిన వారికి ఇప్పటికే ఓటరు గుర్తింపు కార్డులను పంపించడం జరిగింది. మొదటి విడత 81,633, రెండో విడత 6,476 ఎపిక్ కార్డులను వారి చిరునామాకు పంపించారు.

ఓటు ఉందోలేదో తెలుసుకోవడం ఎలా ?

ఈ ఏడాది మార్చి 20వ తేదీ నాటికి జిల్లాలో సుమారు 15,47,922 మంది ఓటర్లు ఉన్నారు. కొత్త ఓటర్ల చేర్పింపు కొనసాగుతుండంతో, ఓటర్ల సంఖ్య క్రమంగా పెరుగుతూ వస్తోంది. జాబితాలో మార్పులు, చేర్పులూ కొనసాగుతున్నాయి. అయితే చాలా మందికి తమ ఓటుపై సందేహాలు ఉన్నాయి. తమ ఓటు ఎక్కడ ఉందో తెలుసుకొనేందుకు పలు మార్గాలు ఉన్నాయి. ఎన్నికల కమిషన్ ప్రకటించిన ఓటర్ల జాబితాల్లో తమ పేరును ఆన్‌లైన్ ద్వారా చూసుకోవచ్చు. బూత్‌ల వారీగా కూడా ఓటర్ల జాబితాలను ఇప్పటికే ప్రకటించడం జరిగింది. బిఎల్‌ఓల వద్దనున్న ఓటర్ల జాబితాలో కూడా తమపేరు తనిఖీ చేసుకోవచ్చు. అలాగే కలెక్టరేట్ లోని ఎన్నికల కంట్రోల్ రూమ్‌లో ఏర్పాటు చేసిన కాల్ సెంటర్ ఫోన్ నంబర్లు 08922-797120, 08922-797124 ను సంప్రదించి తమ ఓటు వివరాలను తెలుసుకొనే అవకాశాన్ని జిల్లా యంత్రాంగం కల్పించింది.

ఇదే చివరి అవకాశం : కలెక్టర్ నాగలక్ష్మి

కొత్తగా ఓటుహక్కు పొందడానికి, అర్హత ఉన్నవారంతా ఈ నెల 14వ తేదీలోగా ఓటుకోసం ధరఖాస్తు చేసుకోవచ్చని కలెక్టర్ నాగలక్ష్మి తెలిపారు. వాటిని పరిశీలించి 10 రోజుల్లో నిర్ణయం తీసుకోవడం జరుగుతుందని,పేర్కొన్నారు.

మళ్లీ మొదటికొచ్చిన కథ..!

అట్టాడలో మారని లేఅవుట్‌దారుల బుద్ధి
పంచాయతీ స్థలంలోకి వెళ్ళకుండా అడ్డంకులు

లేఅవుట్‌లో ఉన్న మామిడి తోట

విశాలాంధ్ర-జామి: ఎన్నిసార్లు అధికారులు చెప్పినా వారుమాత్రం మారరు. మండలంలోని అట్టాడ పంచాయతీలో వేసిన భారీ లేఅవుట్‌దారుల కారణంగా స్థానిక పంచాయతీ వాసులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. దాదాపు 30 ఎకరాలకుపైగా వేసిన భీమునిపట్నం పేరుతో ఉన్న లేఅవుట్‌లో ప్రభుత్వ భూమి సైతం ఉందని ఈనెల ఫిబ్రవరి నెలలో రెవెన్యూ అధికారులు సర్వే ద్వారా గుర్తించి బోర్డులు కూడా పాతారు. ఇదిలా వుండగా నిభందనల మేరకు 10శాతం భూమిని లేఅవుట్‌లో స్థానిక పంచాయతీకి రిజిస్ట్రేషన్ చేయాలి. కానీ లేఅవుట్‌లో చివారున ఉన్న ముక్కలను పంచాయతీకి రిజిస్రేషన్ చేసి చేతులు దులుపుకున్నారు. పంచాయతీకి సంభందించిన స్థలంను చూపించడానికి సైతం లేఅవుట్‌దారులు పంచాయతీ పాలకులకు చుక్కలు చూపించారు. ఏళ్ళ తరబడి స్థానిక సర్పంచ్ పోతల అమ్మన్నదొర పోరాడడంతో చివరకు పంచాయతీకి కేటాయించిన స్థలాలను చూపించారు. ఇప్పుడు ఆయా స్థలాలలో మామిడితోపాటు పలురకాల మొక్కలు పంటకొచ్చాయి. వాటి సంరక్షణ చూసే బాధ్యత పంచాయతీపై ఉంది. కానీ రియల్‌దారులు మాత్రం ప్రధాన గేట్లు వేసి లోపలకి వెళ్ళనివ్వడం లేదు. చెట్లుకు మందులు కొడతామని చెప్పినా లోపలకి పంపించడం లేదు. దీంతో ఇదేమి తలనెప్పిరా బాబూ అంటూ స్థానిక యువకులు మండి పడుతున్నారు. ఈలేఅవుట్‌దారులపై పూర్తిస్థాయిలో చర్యలు తీసుకునేవరకు వదలకూడదని నిర్ణయించుకున్నారు.

కష్టాల్లో వున్న వారిని సాటి మనుషులుగా అందుకోవాలి...

విశాలాంధ్ర-చీపురుపల్లి: చీపురుపల్లి ఆకులపేట గ్రామానికి చెందిన పతివాడ గొల్ల గొంతు కేన్సర్ వ్యాధితో ఇటీవల మరణించారు వారి అయన స్వీట్‌షాప్ లో పనిచేసి కుటుంబాన్ని పోషిస్తున్నారు కేన్సర్ రావడం తో ఆయన మరణించారు ఆర్థిక యిబ్బందులు తెలుసుకుని లిఆశయ యూత్ అసోషియేషన్ వ్యవస్థాపకుడు, అధ్యక్షుడు రెడ్డి రమణ తెలుసుకుని ఆ విషయం అమెరికాలో వున్న సహృదయ ఫౌండేషన్ వ్యవస్థాపక లిఅధ్యక్షులు తాడివాక బిందుకు తెలియజేసారు. వారి ఆర్థిక పరిస్థితులు వివరించారు 15వేలు ఆర్థిక సహాయం తన భార్య ఎకౌంటులో జమ వేసారు. కార్యక్రమంలో ఆశయ సంస్థ అధ్యక్షులు రెడ్డి రమణ మాట్లాడుతూ ఇటువంటి సమయం లో ఆపదలో వున్న మనుషులను సాటి మనుషులు గా వారిని అందుకోవాలని, ఆర్థిక సహాయం అందించాలని, అని, పిల్లలను బాగా చదివించాలని ఇంటువంటి సమయంలో ధైర్యంగా వుండాలన్నారు. అనంతరం ఆమెకు చెక్కు ను అందజేశారు. కార్యక్రమంలో ఆశయ సంస్థ సభ్యులు పి.రాము, పాల్గొన్నారు.

జాతిపిత ఆశయాలు భావితరాలకు అనుసరణీయం

డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్ర స్వామి

విశాలాంధ్ర-విజయనగరం టౌన్: జాతిపిత మహాత్మాగాంధీ ఆశయాలు భావితరాలకు అనుసరణీయమని డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్ర స్వామి అన్నారు. ఆదివారం ఐ.ఐ.ఎఫ్.ఎల్. జీతో స్వచ్ఛంద సంస్థ మహిళా విభాగం సంయుక్త ఆధ్వర్యంలో అహింసా రన్ కార్యక్రమం ఉత్సాహభరితంగా సాగింది. ఎన్.సి.ఎస్. జంక్షన్ వద్దనున్న మహాత్మాగాంధీ విగ్రహం నుండి అహింసా రన్ ప్రారంభ మైంది. డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్ర స్వామి కార్యక్రమాన్ని ప్రారంభించి అహింస జ్యోతిని నిర్వాహకులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అహింసా మార్గాన్ని అనుసరించి దేశానికి స్వాతంత్రాన్ని తీసుకొచ్చిన మహాత్మా గాంధీ జాతిపితగా వెలుగొందుతున్నారని అన్నారు. దేశ స్వాతంత్ర ఉద్యమంలో ఆయన పాత్ర కీలకమైనది అని అన్నారు. ఎందరో మహానుభావులు తమ ధన ప్రాణాలను పణంగా పెట్టి స్వాతంత్ర ఉద్యమంలో పాల్గొన్నారన్నారు. అటువంటి అహింసా మార్గాన్ని మననం చేసుకుంటూ ఈరోజు జీతో మహిళా విభాగం స్వచ్ఛంద సంస్థ అహింసా రన్ నిర్వహించడం స్ఫూర్తిదాయకంగా నిలుస్తుందన్నారు. మ హా నీ య ు ల త్యాగాలను స్మరించుకుంటూ అభివృద్ధికిచూపిన వారి మార్గాలను అనుసరించాల్సిన అవసరం ఉందన్నారు. పట్టణం నుండి కార్పొరేషన్ స్థాయి కి ఎదిగిన నగరానికి అభివృద్ధితోపాటు సుందరీకరణకు అధిక ప్రాధాన్యత ఇచ్చామన్నారు. నాలుగు సంవత్సరాలు పది నెలల్లో తొలి ప్రాధాన్యతగా మౌలిక సదుపాయాలు కల్పనకు కృషి చేసామన్నారు. తదనంతరం నగర సుందరీకరణకు ఏర్పాట్లు చేసామన్నారు. దీంతో ప్రస్తుతం నగరమంతా అందంగా తీర్చితీర్చిదిద్దబడిందని చెప్పారు. ప్రజోపయోగ కార్యక్రమాలు ఏ ఒక్కరు తలపెట్టిన అందుకు తమ వంతు సహకారం ఉంటుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో జీతో మహిళా విభాగం చైర్ పర్సన్ రీమా కొఠారి, చీఫ్ సెక్రటరీ హర్షిత సురానా, పాయల్ ,జ్యోతి, మిత్తా తదితరులు పాల్గొన్నారు.

ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి నేతృత్వంలో సుపరిపాలన

డిప్యూటీ స్పీకర్ కోలగట్ల, ఎంపీ బెల్లాన

విశాలాంధ్ర-విజయనగరం రూరల్: మండలంలోని జమునారాయపురంలో జరిగిన ఎన్నికల ప్రచారంలో డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి, పార్లమెంటు సభ్యులు బెల్లాన చంద్రశేఖర్ పాల్గొన్నారు. ఇరు నేతలు తమ ప్రాంతానికి చేరుకోవడంతో స్థానికులలో ఆనందం వ్యక్తం అయింది. ప్రజలు, వైసీపీ నాయకులు, కార్యకర్తలు ఆనంద ఉత్సాహాల నడుమ వారికి ఘనంగా స్వాగతం పలికారు. పులి వేషాలు, డప్పువాయిద్యాలతో ఆ ప్రాంతం కోలా హలంగా మారింది. అడుగడుగునా జనం నీరాజనాలు పలికారు. మహిళలు హారతులిచ్చి దీవించారు. సందడి వాతావరణంగా జరిగిన ఎన్నికల ప్రచారంలో ఇంటింటికి వెళ్లి వైసీపీకి మద్దతుగా ప్రజలు నిలవాలని కోరారు. ఫ్యాన్ గుర్తుకు ఓటేసి పార్లమెంట్ సభ్యునిగా బెల్లాన చంద్రశేఖర్ ను, శాసనసభ్యుడిగా కోలగట్ల వీరభద్ర స్వామిని గెలి పించాలని కోరారు. అనంతరం ఎంపీ బెల్లాన చంద్రశేఖర రావు మాట్లాడుతూ రాష్ట్రంలో సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి నేతృత్వంలో సుపరిపాలనగా సాగిందన్నారు. వాలంటరీ, సచివాలయ వ్యవస్థ ద్వారా అవినీతి రహితంగా పూర్తి పారదర్శకంగా అర్హులందరికీ పథకాలను అందించా మన్నారు. ఒకటో తేదీ కల్లా వృద్ధులకు పింఛన్లను నేరుగా తెచ్చి అందించామన్నారు. స్థానికంగా కోలగట్ల వీరభద్ర స్వామి గ్రామాభివృద్ధికి అనేక చర్యలు చేపట్టారన్నారు. అలాగే నగరంలో ఎన్నో ఏళ్లుగా తాగునీటి సమస్య ఉండేదని ఇది గ్రహించిన ఆయన 11 వాటర్ ట్యాంకులు, 585 ఇంటర్ కనెక్షన్లను ఏర్పాటు చేసి రోజు విడిచి రోజు నీటి పంపిణీకి చర్యలు చేపట్టారన్నారు. నగర అందాలను మరింతగా తీర్చిదిద్దారన్నారు. నగర రూపురేఖలను పూర్తిగా మార్చిన ఘనత కోలగట్లకే దక్కుతుందన్నారు. మరోసారి తమకు అవకాశం ఇచ్చినట్లయితే మరింత అభివృద్ధి చేసి చూపిస్తామని మాట ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు నడిపేన శ్రీనివాసరావు, పిఎసిఎస్ అధ్యక్షుడు కెల్ల త్రినాధరావు, కే ఏపీ రాజు,గ్రామ సర్పంచ్ యడ్ల సత్తిరాజు, సువ్వాడ శ్రీను, వైసిపి నాయకులు కూర్మారావు తదితరులు పాల్గొన్నారు.

సత్య గోశాలను సందర్శించిన సీతం గర్ల్స్ హాస్టల్ విద్యార్థినిలు

విశాలాంధ్ర-విజయనగరం టౌన్ : స్థానిక సీతం కళాశాల గర్ల్స్ హాస్టల్ విద్యార్థినిలు సత్య గోశాలను సందర్శించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కళాశాల డైరెక్టర్ మజ్జి శశిభూషణ్, ప్రిన్సిపాల్ డి.వి.రామమూర్తి, చీఫ్ వార్డెన్ కెప్టెన్ మీసాల సత్యవేణి పాల్గొన్నారు. ఈ నేపథ్యంలో ముఖ్య అతిథులైన శశి భూషణ్ మాట్లాడుతూ విద్యార్థినిలకు కొన్ని మంచి పద్ధతులను పాటించాలని చెబుతూ మనలో వున్న చెడు ఆలోచనలను దూరంచేసి మంచి ఆలోచనలను పెంపొందించుకోవాలని సూచించారు. అందరూ కలిసికట్టుగావుండలి, ఒకరికి ఒకరి సహాయం చేసుకోవాలి అని చెప్పారు. గోవులో సమస్త దేవతలు ఉంటారనీ, గోవును పూజించడం వలన సమస్త దేవతలను సేవించిన ఫలితం దక్కుతుందని తెలిపారు గోవును కంటికి రెప్పలా రక్షిస్తూ ఉండాలనీ, గోవును రక్షించడం వలన, వాళ్లంతా కూడా రక్షించబడుతూ ఉంటారని తెలియజేశారు. అందుకే గోసేవ చేయటం ఎంతో పుణ్యం అని చెప్పారు. ఈ కార్యక్రమంలో విద్యార్థినిలు పాల్గొన్నారు.

టీడీపీలో 100 కుటుంబాలు చేరిక : కోళ్ల




విశాలాంధ్ర-లక్కవరపుకోట: తెలుగుదేశం పార్టీలో 100 కుటుంబాలు చేరినట్లు శృంగవరపుకోట నియోజకవర్గ ఇన్చార్జి మాజీ ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారి తెలిపారు. ఆదివారం మండల కేంద్రంలోని తన నివాసంలో విలేకరులతో మాట్లాడుతూ మండలంలోని రెల్లి గౌరంపేట గ్రామానికి చెందిన ప్రముఖ న్యాయవాది వడ్లమాని శేషావతారం, తెలుగుదేశం పార్టీ మండల పార్టీ అధ్యక్షులు చొక్కాకుల మల్లు నాయుడు, మాజీ ఎంపీపీ కొల్లి వెంకట రమణమూర్తి, మాజీ జెడ్పిటిసి సభ్యులు కరెడ్ల ఈశ్వరరావు, ఆధ్వర్యంలో ఈ 100 కుటుంబాలు చేరినట్లు ఆమె తెలిపారు. ప్రస్తుత వైసిపి ప్రభుత్వం పట్ల విసుగ చెందిన ప్రజలు తెలుగుదేశం పార్టీని కోరుకుంటున్నారని రేపు జరగబోయే ఎన్నికల్లో తమకు మంచి ఆదరణ లభిస్తుందని విజయం తధ్యమని ఆమె అన్నారు నియోజకవర్గ తమన్న ఆచరించి ఓట్లు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపిస్తారని విజ్ఞప్తి చేస్తున్నాను అన్నారు.

వైకాపా నుండి టీడీపీలో చేరిక

విశాలాంధ్ర-విజయనగరం అర్బన్ : విజయనగరం పట్టణం 2వ డివిజన్ కు చెందిన మజ్జి మున్నా, ఇందిల ధర్మ, కె. ఉమా, అప్పికొండ సుచరిత, మోర బాల ఆదిత్యతో పాటు సుమారు 30 కుటుంబాలు ఆదివారం అశోక్ బంగ్లాలో తెలుగుదేశం-జనసేన-బీజేపీ కూటమి విజయనగరం శాసనసభ ఉమ్మడి అభ్యర్థి, నియోజకవర్గ ఇంచార్జ్ పూసపాటి అదితి విజయలక్ష్మి గజపతి రాజు మరియు పార్లమెంట్ ఉమ్మడి అభ్యర్థి కలిశెట్టి అప్పలనాయుడు సమక్షంలో వైకాపా నుండి తెలుగుదేశం పార్టీ లో చేరారు. ఈ సందర్బంగా వారిని పార్టీ కండువాతో ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

హామీ నెరవేర్చిన సిరిసహస్ర (సిరమ్మ)

విశాలాంధ్ర-విజయనగరం: విజయనగరం రైల్వేస్టేషన్ లో రైల్వే కూలీలకు లగేజీ తీసుకుని వెళ్లే ట్రాలీ బండిని తన స్వంతనిధులతో చిన్నశ్రీను సోల్జర్స్ అధ్యక్షురాలు సిరిసహస్ర (సిరమ్మ) అందజేసారు. గతంలో సిరిసహస్ర రైల్వే కూలీలను సందర్శించి , వారికీ బట్టలు పంపిణీ చేసారు. తరువాత వృత్తిపరంగా వారు ఎదుర్కొంటున్న సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వారు లగేజీ తీసుకు వెళ్లే ట్రాలీ బండిని సిరి సహస్రను కోరారు. గతంలో వారికి ఇచ్చిన హామీ మేరకుఆదివారం ఆమె ట్రాలీని అందజేశారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నిజ జీవితం లో రైల్వే కూలీలు ఎంతో కష్టపడి పనిచేసు కుంటున్నారని ఆమె కొనియాడారు . కష్ట పడే తత్వం ఉన్నవారికి తన వంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందన్నారు . రైల్వే కూలీల కష్టాలపై తమకు అవగాహన ఉందన్నారు . భవిష్యత్ లో ఏ సహాయం కావాలన్నా చిన్న శ్రీను సోల్జర్స్ సంస్థ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో చిన్న శ్రీను స్లోజర్స్ ఉపాధ్యక్షులు తోట వాసు, చిన్నశ్రీను సోల్జర్స్ సభ్యులు జగదీష్, శివ, దక్షిణామూర్తి, హేమంత్, రామ క్రిష్ణ, శ్రీనివాస రాజు, చందక శ్రీనివాసరావు, అశోక్, యడ్ల ప్రసాద్, మోగంటి సాయి, పకీరు, రాము, మంత్రి, రవికిరణ్, అప్పా రావు, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

ఎంపీ అభ్యర్థిగా అప్పలనాయుడు ని నియమించడం ఆనందకరం

కేంద్ర మాజీ మంత్రి అశోక్, ఉత్తరాంధ్ర జోనల్ పార్టీ కో ఆర్డినేటర్ శ్రీనివాస రెడ్డి

విశాలాంధ్ర-విజయనగరం అర్బన్ : విజయనగరం పార్లమెంట్ ఎన్డీఏ కూటమి అభ్యర్థిగా కలిశెట్టి అప్పలనాయుడును నియమించడం మాకు ఎంతో ఆనందంగా ఉందని కేంద్ర మాజీ మంత్రి, పొలిట్ బ్యూరో సభ్యులు అశోక్ గజపతిరాజు,ఉత్తరాంధ్ర జోనల్ పార్టీ కో ఆర్డినేటర్ శ్రీనివాసరెడ్డి అన్నారు. ఆదివారం పార్టీ కార్యా లయం అశోక్ బంగ్లాలో విజయనగరం పార్లమెంట్ పరిధిలో గల ఎన్డీఏ కూటమి లోకసభ శాసనసభ అభర్దులు పత్రికా సమావేశం లో మాట్లాడుతూ రాష్ట్రంలో వైసిపి పాలనలో కేంద్రంనుండి ఎటువంటి మేలు జరగలేదన్నారు. టీడీపీ పార్టీ అధికారం లో ఉన్నప్పుడు మాత్రం కేంద్రం నుండి పనులు చేయిం చుకున్నామని, అయిన కూడా అనేక హామీలు కేంద్రం నెరవేర్చలేదు అని అందుచేత ఆనాడు నాతో సహ మిగతవారు మా పదవులకు రాజీనామా చేశామన్నారు. గడిచిన ఐదు ఏళ్ళు లో వైసిపి ఎంపీలు టైం పాస్ చేశారని విమర్శించారు. కేంద్రం మన రాష్ట్రం కి 18 హామీలు ఇచ్చింది టీడీపి హయంలో వాటి నిర్మాణం కోసం భూములు సేకరించడం కూడా జరిగిందన్నారు. కానీ గత ఐదేళ్ళలో వైసిపి ప్రభుత్వం వాటిని ముందుకు తీసుకొని వెళ్లలేదన్నారు. కలిశెట్టి అప్పలనాయుడు టీడీపీలో మంచి సేవచేశారని కొనియాడారు. ఆయన సేవలను పార్టీ గుర్తించి ఎంపీ టికెట్ ఇచ్చిందన్నారు. అప్పలనాయుడు లాంటి వ్యక్తి ఎంపీ అయితే జిల్లా అభివృద్ధికి కృషిచేస్తారు అనే నమ్మకం ఉందన్నారు. సిటు రానివారిని నచ్చేజెప్పే బాధ్యత తీసు కుంటామన్నారు. ఈ పత్రికా సమావేశంలో లోక్‌సభ కూటమి అభ్యర్థి కలిశెట్టి అప్పలనాయుడు, విజయనగరం శాసనసభ కూటమి అభ్యర్థి పూసపాటి అదితి విజయలక్ష్మి గజపతి రాజు, నెల్లిమర్ల శాసనసభ కూటమి అభ్యర్థి లోకం మాధవి. టిడిపి నాయకులు ఐ వి పి రాజు, రాజేష్ వర్మ, పట్టణ అధ్యక్షులు ప్రసాదుల లక్ష్మీ వరప్రసాద్, మండల అధ్యక్షులు బొద్దల నరసింగరావు, కర్రోతు నరసింగరావు, ఆల్తి బంగారు రాజు, తదితరులు పాల్గొన్నారు.

సమష్టిగా పనిచేస్తే విజయం తథ్యం : కొండపల్లి

విశాలాంధ్ర-గజపతినగరం : సార్వత్రిక ఎన్నికల్లో సమిష్టిగా పనిచేస్తే తెలుగుదేశం పార్టీ విజయం తధ్యమని గజపతినగరం నియోజకవర్గ ఉమ్మడి అభ్యర్థి కొండపల్లి శ్రీనివాస్ అన్నారు. ఆదివారం మండలం లోని జిన్నాం లింగాలవలస గ్రామాలలో మాజీ సర్పంచులు కుమిలి అప్పారావు కిలారి అప్పలనాయుడు వారి అనుచరులను శ్రీనివాస్ కలిశారు అందరు ఆశీస్సులు తనకిచ్చి రాబోయే ఎన్నికల్లో సమిష్టిగా పనిచేయాలని కోరారు ఈ కార్యక్రమంలో లింగాలవలసలో కుమిలి లక్ష్మణరావు అగురు బంగారు నాయుడు జిన్నాంలో కిలారి పైడితల్లి తిప్పల వెంకటేశ్వర్లు జనసేన ఇజ్జురోతు కృష్ణ కే రామునాయుడు తదితరులు పాల్గొన్నారు.

స్వతంత్ర అభ్యర్థిగా గెలిచి పార్టీకి కానుకిస్తా..

- వేలాదిమంది అభిమానుల సమక్షంలో ప్రకటించిన యువనేత గొంప క్రిష్ణ
- ఆకుల డిపో నుండి దేవి జంక్షన్ వరకు భారీ ర్యాలీ

విశాలాంధ్ర-శృంగవరపుకోట : స్వతంత్ర అభ్యర్థిగా గెలిచి పార్టీకి కానుక ఇస్తానని నియోజకవర్గ యువనేత గొంప క్రిష్ణ ప్రకటించారు. ఎస్.కోట పట్టణంలోని ఆకుల డిపో వద్ద వేలాదిమంది అభిమానులు, కార్యకర్తలతో ప్రజాభిప్రాయ సభను ఆదివారం సాయంత్రం నిర్వహించారు. ఈ సందర్భంగా యువనేత గొంప క్రిష్ణ మాట్లాడుతూ నేను ఒక్కడిగా వచ్చి వేలాదిమంది ప్రజల అభిమానాన్ని చూరగొనడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. పదవుల కోసం కాదు.. మీ కోసం ఎంతవరకైనా నిలబడతానని హామీ ఇచ్చారు. అమెరికాలో విలాసవంతమైన జీవితాన్ని వదిలిపెట్టి పేద ప్రజలకు సేవ చేయడానికే ఇక్కడకు వచ్చా. ఇంతలోనే పార్టీ పెద్దలు అప్పగించిన బాధ్యతను తూచా తప్పక పాటించా. వేలాది సేవా కార్యక్రమాలు నిర్వహించా. లోకేష్‌కి ఎల్లప్పుడూ రుణపడి ఉంటా. డబ్బులు, పదవులు దండుకోడానికి రాలేదని.. అధిష్టానం సూచన మేరకు ఎస్.కోట నియోజకవర్గంలో నిస్తేజంగా ఉన్న పార్టీకి జవసత్వాలు కల్పించడంలో.. పార్టీని నిలబెట్టడంలో సఫల మయ్యా. సామాన్య రైతు కుటుంబం నుండి వచ్చా. వారి బాధలు తెలిసిన వాడిగా 3వేల మంది రైతులకు సేఫ్టీ కిట్లు, స్ప్రేయర్లు అందించా. నిరుద్యోగ యువతకు గొంప విద్యాసంకల్పం క్రింద ఉచిత పుస్తకాలు, కోచింగ్ అందించాను. ఇక రోడ్ల వెంబడి పేదల కోసం వేల రూపాయల విలువైన వ్యాపార బళ్ళు, అగ్నిప్రమాదం బాధితులకు ఆర్థిక సాయం చేయడం తృప్తిగా ఉంది. నేను చేసిన సాయంతో కొంత మంది ఉద్యోగాలు సాధించడం నాకు ఎంతో సంతృప్తినిచ్చిందన్నారు. ప్రజల కోసం, రైతుల కోసం, నిరుద్యోగ యువత కోసం నేను ఇక్కడే ఉండి మరిన్ని సేవా కార్యక్రమాలు చేపడతామని ప్రకటించారు. నేను పేదల అభివృద్ధి కోసం, నియోజకవర్గ అభివృద్ధి కోసం అనేక ప్రణాళికలు సిద్ధం చేసుకున్నానని భావోద్వేగాలతో వెల్లడించారు. మీరందరి అభిప్రాయం మేరకు ఈ ఎన్నికల్లో స్వతంత్ర అభ్యర్థిగా విజయం సాధించి పార్టీకి కానుకగా ఇద్దామని వేలాదిమంది సమక్షంలో గొంప క్రిష్ణ స్పష్టం చేశారు. గొంప క్రిష్ణ భార్య రమాదేవి మాట్లాడుతూ నాభర్త క్రిష్ణ రెండు సంవత్సరాలు నన్ను, పిల్లల్ని అమెరికాలో విడిచిపెట్టి అధిష్టానం సూచన మేరకు ఇక్కడ సేవా కార్యక్రమాలతో వేలమంది మీ అభిమానాన్ని చూరగొనడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. ఇక నా భర్త క్రిష్ణకి మీరంతా చివరివరకు తోడుగా ఉండాలని కోరారు. చివర్లో అధిష్టానం టిక్కెట్ మార్చేయడం బాధాకరమని తెలిపారు. గొంప క్రిష్ణ వర్గం నాయకులు లగుడు రవికుమార్, గొంప వెంకటరావు, రాయవరపు చంద్రశేఖర్, గుమ్మడి భారతి, ఇప్పాక త్రివేణి, రెడ్డి పైడిబాబు, గోరపల్లి రాము, జుత్తాడ రామసత్యం తదితరులు మాట్లాడుతూ టీడీపీ అధిష్టానం చివరి నిమిషంలో గొంప క్రిష్ణకు టిక్కెట్ నిరాకరించటం బాధాకరం. ఇక ప్రజాభిప్రాయం మేరకు ప్రజల్లో పట్టు ఉన్న క్రిష్ణ స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేయనున్నారని హర్షధ్వానాల మధ్య ప్రకటించారు.

- స్వతంత్ర అభ్యర్థిగా గెలిచి టీడీపీలో చేరతా : గొంప క్రిష్ణ

స్వతంత్ర అభ్యర్థిగా గెలిచిన అనంతరం టీడీపీలో చేరతానని విలేకరుల సమావేశంలో గొంప క్రిష్ణ ప్రకటించారు. ఇక లోకేష్ చక్కటి సహకారాన్ని అందజేశారు. ఆయనకు ఎల్లప్పుడూ కృతజ్ఞతతో ఉంటా. ఇటీవల లోకేష్ తో జరిగిన అంతర్గత చర్చల్లో నాకు పదవిపై హామీ ఇచ్చినా నాకు మద్దతుగా నిలిచిన క్యాడర్ విషయంలో ఎటువంటి హామీ లభించకపోవడంతో పోటీకి సిద్ధమవుతున్నట్టు వెల్లడించారు. నా వెంబడి నిలిచిన క్యాడర్, కార్యకర్తల కోసం ఎంతవరకైనా నిలబడతానన్నారు. బుధవారం నుండి ఇంటింటి ప్రచారం చేపడతామన్నారు. నేను చేపట్టిన అనేక కార్యక్రమాలు వలన సుమారు 45వేల మందికి కనెక్ట్ అయ్యానని, వీరందరి మద్దతు తీసుకుంటూనే గ్రామానికి 100 మంది కార్యకర్తలను పెట్టి నా గుర్తును ప్రజల్లోకి తీసుకెళ్లి గెలుస్తామన్న ధీమా ఉందన్నారు. ఇక అధిష్టానం మీకు, మీ క్యాడర్ కు పదవులు ఇస్తే పోటీ నుండి తప్పుకుంటారా అని ప్రశ్నించగా ఈ దశలో కష్టమని, తాను స్వతంత్ర అభ్యర్థిగా బరిలో నిలిచి గెలుస్తానని, నాకు. .వైసీపీ అభ్యర్థి మధ్యనే పోటీ ఉంటుందని తెలియజే సారు. ఇది నేను నియోజక వర్గంలో చేయించిన అంత ర్గత సర్వేలు ద్వారా వచ్చిన నివేదిక ఆధారంగా వెల్లడిస్తున్నానని గొంప క్రిష్ణ వివరించారు.

భారత అంధుల క్రికెట్ జట్టు కెప్టెన్ తొంపాకికి ఘన సన్మానం

విశాలాంధ్ర-వంగర : మండలంలో కొప్పరవలస గ్రామానికి చెందిన భారతఅంధుల క్రికెట్ జట్టు కెప్టెన్ తొంపాకి దుర్గారావును ఘనంగా సన్మానించారు. ఆదివారం భారత అంధులు క్రికెట్ జట్టుకు కెప్టెన్ గా ఎంపికైన దుర్గారావుకు తమ స్వగ్రామం అయిన కొప్పరవలస గ్రామం లో ఆ గ్రామప్రభుత్వ ఉద్యోగులు సన్మానించారు. కొప్పరవలస గ్రామ ప్రభుత్వ ఉద్యోగులు స్వాగతం పలుకుతూ వారి తరుపున సాదేం ఉమామహేశ్వరరావు , పట్నం కృష్ణ ,గొర్లె ఠాగూర్, తూముల సూర్యారావు లు దుర్గారావు స్వగృహం లో ఘనంగా సత్కరించారు. భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.. కార్యక్రమంలో యువత గ్రామస్తులు పాల్గొన్నారు.

30 మద్యం సీసాలతో మహిళ అరెస్టు



విశాలాంధ్ర-బొబ్బిలి: స్థానిక స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో సీఐ బివి మురళీధర్ ఆధ్వర్యంలో మండలం, కారాడ గ్రామంలో అక్రమ మద్యం అమ్మకాలు జరుగుతున్నాయని స్థానికులు ఇచ్చిన సమాచారం మేరకు ఎన్‌వి రామారావు సిబ్బంది ఆధ్వర్యంలో దాడులు నిర్వహించగా అదే గ్రామానికి చెందిన చింతాడ అప్పమ్మ 30 మద్యం సీసలు కలిగియుండగా మద్యం సీసాలను స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసి రిమాండ్ కు తరలించినట్లు విలేకరులకు తెలిపారు. ఈ దాడులలో స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో కార్యాలయ సిబ్బంది, ఎల్.తిరుపతిరావు, హెచ్‌సి బి.మాధవి దేవి, ఇసిలు బి.ఆదినారాయణ, వై.సరస్వతిలు పాల్గొన్నారు.

విశాలాంధ్ర
పేజి : 2
విజయనగరం
సోమవారం 01. ఏప్రిల్ 2024

మెంటాడ మండలం పెదచేమలాపల్లి గ్రామంలో వలస బాట

విశాలాంధ్ర-మెంటాడ: మెంటాడ మండలం పెదచేమలాపల్లి గ్రామం నుంచి రాయి బంగ్రారాజు దివాకాల రాంబాబు మరి కొంతమంది వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆదివారం సాలూరులో గుమ్మడి సంధ్యారాణి ఇంటి వద్ద మండల టిడిపి పార్టీ అధ్యక్షులు చలుమూరి వెంకట్రావు సమక్షంలో టిడిపి లో చేరారు. వైసీపీ ను వీడి 40కుటుంబాలు టిడిపి లో చేరాయి. వారికి సంధ్యారాణి పార్టీ కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో టిడిపి అధ్యక్షులుసి.హెచ్ వెంకటరావు,అన్నవరం, ముసలి నాయుడు, గౌరి నాయుడు ఈశ్వరరావు భాస్కర్ రావు.తదితరులు పాల్గొన్నారు.

టీడీపీ, జనసేన నుండి 60 కుటుంబాలు వైసీపీలో చేరిక : బెల్లాన, కోలగట్ల

విశాలాంధ్ర-విజయనగరం టౌన్: రాష్ట్రంలో ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి అందిస్తున్న ప్రజారంజక పాలనకు, స్థానికంగా శాసనసభ్యులు కోలగట్ల వీరభద్రస్వామి చేస్తున్న అభివృద్ధికి ఆకర్షితులై పలువురు వైసీపీలో చేరుతున్నారని పార్లమెంట్ సభ్యులు బెల్లాన చంద్రశేఖర్ అన్నారు. ఆదివారం జమ్ము నారాయణపురం లో తెలుగుదేశం, జనసేన పార్టీకి చెందిన 60 కుటుంబాలు వైఎస్ఆర్ తీర్థాన్ని పుచ్చు కున్నాయి. వారందరికీ డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి, పార్లమెంట్ సభ్యులు బెల్లాన చంద్రశేఖర్ పార్టీ కండువాలను వేసి సాధారంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా స్థానిక వైసీపీ నాయకుడు కూర్మారావు మాట్లాడుతూ నియోజకవర్గంలో ఎన్నడూ లేనంత అభివృద్ధి కోలగట్ల వీరభద్ర స్వామి నేతృత్వంలో ఈ ఐదేళ్లలో కొనసాగింది అన్నారు. గ్రామాలు ప్రగతి బాట వైపు పయనిస్తున్నాయన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అన్ని గ్రామాలలో సచివాలయాలు, ఆరోగ్య కేంద్రాలు, రైతు భరోసా కేంద్రాలను ఏర్పాటు చేసి గ్రామ స్వరాజ్య పాలనకు తెరతీసారన్నారు. కోలగట్ల వీరభద్ర స్వామి గ్రామాలలో మౌలిక సదుపాయాలను కల్పించి ప్రజలకు సౌకర్యవంతమైన సేవలను అందించారన్నారు. తెలుగుదేశం, జనసేన పార్టీలో విసిగి వేసారిన అనేకమంది ఈరోజు వైసీపీ వైపు చూస్తున్నారన్నారు. ఇందులో భాగంగానే ఈరోజు 60 కుటుంబాలు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో చేరాయని ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు నడిపేన శ్రీనివాసరావు, కెల్ల త్రినాధరావు, సువ్వాడ శ్రీను, పెనుమత్స రమణరాజు, కర్రోతు అప్పలరాజు, పాండ్రంకి అప్పల నాయుడు, ఆబోతుల సూరిబాబు, సీపాన వెంకటరావు, పాపు నాయుడు, గడదేసి ఎల్లం, గండబోయిన ఆదిబాబు తదితరులు పాల్గొన్నారు.

జంట నగరాలైన గజపతినగరం-పురిటిపెంట లో పోలీసుల కవాతు

విశాలాంధ్ర-గజపతినగరం: సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో జంట నగరాలైన గజపతినగరం పురిటిపెంట బంగారం పేట గ్రామాల్లో శనివారం సాయంత్రం బొబ్బిలి డిఎస్పి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో పోలీసులు కవాతు నిర్వహించారు ఈ సందర్భంగా డిఎస్పి మాట్లాడుతూ యువత అల్లర్లలో చిక్కుకొని తమ జీవితాలు నాశనం చేసుకోవద్దు అన్నారు అనంతరం మరుపల్లి గ్రామంలో ఎన్నికల నిబంధనలపై ప్రజలకు అవగాహన కల్పించారు ఈ కార్యక్రమంలో గజపతినగరం సిఐ ఎన్ వి ప్రభాకర్ ఎస్సై మహేష్ తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల నియమావళిపై అవగాహన

ప్రజల్లో ధైర్యం నింపిన సర్కిల్ ఇన్‌స్పెక్టర్ ప్రసంగం

విశాలాంధ్ర-పూసపాటిరేగ: సార్వత్రిక ఎన్నికల్లో సామాన్య ప్రజలు ఎటువంటి నియమాలు పాటించాలో చట్టపరంగా వచ్చే ఇబ్బందులు ఏమిటో చట్టం ప్రజలను ఏ విధంగా రక్షిస్తుందో అన్న విషయాలపై చింతపల్లిలో అవగాహన కార్యక్రమం స్థానిక పోలీసులు ఏర్పాటుచేశారు. ఈ కార్యక్రమంలో భోగాపురం సర్కిల్ ఇన్‌స్పెక్టర్ వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ఎన్నికల టైంలో ప్రజలు సమన్వయం పాటించాలని మత్తు పదార్థాలు సేవించి ధ్యాసపూరితమైన భావాలతో ఒకరి మీద ఒకరు కక్షలు పెంచుకొని తగాదాలు పడడం వల్ల జీవితాలు పాడై పోతాయని విలువైన జీవితాన్ని సంతోషకరంగా అనుభవించాలంటే తగాదాలకు, కొట్లాటలకు దూరంగా ఉండాలని ఆయన హితవు పలికారు ఈ కార్యక్రమంలో సర్కిల్ ఇన్స్పెక్టర్ వెంకటేశ్వరరావు తో పాటు స్థానిక సబ్ ఇన్స్పెక్టర్ సన్యాసి నాయుడు స్థానికులు పాల్గొన్నారు.

బీసీ ల సంక్షేమం టిడిపి తోనే సాధ్యం

టిడిపి, జనసేన, బీజేపీ ఉమ్మడి అభ్యర్థి కొండపల్లి

విశాలాంధ్ర-దత్తిరాజేరు : రాజుల రామచంద్రపురం గ్రామంలో ఆదివారం క్లస్టర్ స్థాయి సమావేశం ఏర్పాటు చేశారు. టిడిపి, జనసేన, బీజేపీ ఉమ్మడి అభ్యర్థి కొండపల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ బీసీల సంక్షేమం టిడిపి తోనే సాధ్యమని వైకాపా ప్రభుత్వం లొ ప్రజలకు చాలా అన్యాయం జరిగిందని, అన్ని రకాలుగా ప్రజలు చాలా ఇబ్బందులు పడ్డారని, యువతకు ఉద్యోగ అవకాశాలు కరువైయ్యాయిని రాజధాని లేని రాష్ట్రంగా మన రాష్ట్రాన్ని తయారుచేసారని గుర్తుచేశారు. మళ్ళీ వైకాపా నాయకులు మాటలు విని ఓటు వేస్తే మన పతనానికి మనమే బటన్ నొక్కినట్లు అవుతుందని తెలియజేసారు. మళ్ళీ మన రాష్ట్రం బాగుపడాలన్నా, మన రాష్ట్ర ప్రజలు భవితవ్యం బాగుండాలన్నా చంద్రబాబు నాయుడు వల్లనే సాధ్యమవుతుందని తెలిపారు. కనుక ప్రజలందరూ రాబోయే ఎన్నికలలో సైకిల్ గుర్తు పై ఓటు వేసి అత్యధిక మెజారిటీ ఇచ్చి రాష్ట్రం లొ చంద్రబాబు నాయుడు అధికారంలోకి వచ్చేలా చేయాలనీ కోరారు.అనంతరం వైకాపా నుండి టిడిపి లోకి 50 కుటుంబాలును పార్టీ లోకి సాధరంగా ఆహ్వానించి వారికి కండువాలు వేశారు.వైకాపా మాజీ సర్పంచ్ పప్పల ఖౌదు, పప్పల ఈశ్వర్ రావు , డొకల అప్పలనాయుడు , వాకాడ అప్పలనాయుడు, డొకల తిరుపతి. ఈ కార్యక్రమంలొ మండల పార్టీ అధ్యక్షులు చప్ప చంద్రశేఖర్, మాజీ వైస్ ఎంపీపీ పెద్దింటి మోహన్, టిడిపి ప్రధాన కార్యదర్శి మిత్తిరెడ్డి ఈశ్వరరావు, మజ్జి మహేష్,ఎంపీటీసీ వంగపండు కృష్ణ బెజవాడ బంగారు నాయుడు , మండల నాయకులు , క్లస్టర్ ఇంచార్జీలు, యూనిట్ ఇంచార్జులు, బూత్ ఇంచార్జులు నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

108 సిబ్బందికి 2 రోజులు శిక్షణా తరగతులు

విశాలాంధ్ర-రాజాం: విజయనగరం జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయం అధ్వర్యం లో 108 సిబ్బందికి గత 2 రోజులు గా శిక్షణ తరగతులు నిర్వహించాటం జరిగింది.వివరాలలోకి వెళితే ఆరంభిందో ఆత్యవసర మెడికల్ సర్వీస్ 108 సంస్థ లో పనిచేస్తున్న మెడికల్ టెక్నిసియన్ సిబ్బందికి నూతన పోకడలకు అనుగుణంగా జిల్లా మేనేజర్ నజీర్ హుస్సన్ సమక్షం లో మూడు డివిజన్ ల సూపర్వైజర్లు సాయి షణ్ముక్, రవికుమార్, ఉపేంద్ర పర్యవేక్షణలో ఆన్ జాబ్ ట్రైనర్ అలుబిల్లి శ్రీనివాసరావు శిక్షణ తరగతులు 12సం లోపు పిల్లలు ఆరోగ్య సమస్యలు ,వాటి నివారణ మరియు అపస్మరక స్థితి లో ఉన్న వ్యక్తులకు సపర్యలు చేయు విధానం మరియు 108 అంబులన్స్ లో ఉండే పరికరాలు మరియు మందులు ఉపయోగం గురించి శిక్షణ,సమీక్ష తరగతులు నిర్వహించారు.ఈ తరగతులకు మూడు డివిజన్లు నుండి 60 మంది ఆత్యవసర మెడికల్ టెక్నీషియన్లు హాజరయ్యారు.

కోలగట్లపై మాజీ అర్బన్ బ్యాంక్ ఛైర్మన్ కాళ్ళ అనుచిత వ్యాఖ్యలు ఖండిస్తున్నాం..

విశాలాంధ్ర-విజయనగరం టౌన్: అభివృద్ధి స్ఫూర్తి ప్రదాత, నిస్వార్థ రాజకీయ నాయకుడు కోలగట్ల వీరభద్ర స్వామి పై మాజీ అర్బన్ బ్యాంక్ చైర్మన్ కాళ్ళ గౌరీశంకర్ చేస్తున్న అనుచిత వ్యాఖ్యలను తాము తీవ్రంగా ఖండిస్తున్నామని వైసిపి నాయకులు, కార్పొరేటర్ కంటుభుక్త తవిటి రాజు, నాగ వంశం కార్పొరేషన్ డైరెక్టర్ అవనాపు లక్ష్మణరావు తదితరులు స్పష్టం చేశారు. ఈ మేరకు ఆదివారం స్థానికంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. ఈ మధ్యకాలంలో అర్బన్ బ్యాంక్ మాజీ చైర్మన్ కాళ్ళ గౌరీ శంకర్ తమ నాయకుడు కోలగట్ల వీరభద్ర స్వామి పై లేనిపోని ఆరోపణలు చేస్తూ కుయుక్తులకు పాల్పడుతున్నారని అన్నారు. మరోసారి ఇటువంటి వ్యాఖ్యలు పునరావృతం అయితే ఆయన నిజ స్వరూపాన్ని ప్రజాక్షేత్రంలో ముందు ఉంచుతామని స్పష్టం చేశారు. ఎంతోమంది పేదలకు, మధ్యతరగతి కుటుంబాల ఆర్థిక అవసరాలను తీర్చే కల్పతరువుగా ఉండే అర్బన్ బ్యాంకును భ్రష్టుపరిచి చివరకు బ్యాంకు నామరూపాలు లేకుండా చేసిన ఘనత కాళ్ళ గౌరీ శంకర్ దేనని అన్నారు. ఈ విషయం నగరంలో ఉన్న ప్రజలందరికీ తెలుసునని తెలిపారు. తమ నాయకుడు కోలగట్ల వీరభద్రస్వామి అంచలంచలుగా ఎదుగుతుంటే చూసి ఓర్వలేక ఇటువంటి ఆరోపణలు చేస్తున్నాడని అన్నారు. దమ్ము ధైర్యం ఉంటే కోలగట్లను రాజకీయంగా ఎదుర్కోవాలని సవాల్ విసిరారు. విలువ లేని మనిషి ఎదుటి వ్యక్తిపై వ్యాఖ్యలు చేస్తే వాటిని పట్టించుకునేవారు ఎవరు ఉండరన్నారు. మండల పార్టీ కార్యాల యాన్ని, నగరపాలక సంస్థ కార్యాలయాన్ని తన అధీనంలో కోలగట్ల ఉంచుకున్నారని ఆరోపిం చడం అర్థరహితం అని అన్నారు. మచ్చలేని మనిషిగా, నిరంతరం ప్రజాసేవకే అంకితం అవుతున్న కోలగట్లను చూసి ఓర్వలేక ఇటువంటి విమర్శలు చేయడం సరైన పద్ధతి కాదన్నారు. రాజకీయంగా ఎన్ని విమర్శలు అయినా చేయవచ్చు గాని సామాజికం గా, ప్రజలకు మంచి చేయాలన్న ఆలోచనతో కృషి చేస్తున్న కోలగట్ల లాంటి వ్యక్తులపై లేనిపోని ఆరోపణలు చేయడం తగదన్నారు. ఏ ప్రాంతం అయితే రాజకీయంగా గౌరీకి ప్రోత్సాహం అందించిందో ఆ ప్రాంతానికి గాని, ఆ వర్గానికి గాని ఏరోజు మేలు చేయలేదన్నారు. చివరికి పార్టీ పరంగా పదవులు చేపట్టినప్పటికీ ఏ పార్టీకి నిబద్ధలతో సేవ చేయలేదని తెలిపారు. ప్రతి ఎన్నికలలో ఏదో ఒక పార్టీకి మారడం ఆ పార్టీ గొడుగు కింద కూర్చుని అవాక్కులు, చవాక్కులు పేలడం అలవాటుగా మారిందన్నారు. తమ నాయకుడిపై మరోసారి గౌరీ శంకర్ నోరు జారితే ఆయన యొక్క వ్యక్తిగత జీవితాలను కూడా బహిర్గత పరచాల్సి వస్తుందని హెచ్చరించారు. ఈ సమావేశంలో కార్పొరేటర్ కనకల నాగవల్లి, జయరాం, అవనాపు రాజు, కాళ్ల సూరిబాబు, బేరి సత్యనారాయణ, సూర్యుడు, కాళ్ళ సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర అభివృద్ధి టీడీపీ తోనే సాధ్యం

నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే కోళ్ళ లలిత కుమారి

విశాలాంధ్ర-వేపాడ : రాష్ట్ర అభివృద్ధి తెలుగుదేశం ప్రభుత్వం తోనే సాధ్యమని శృంగవరపుకోటా నియోజకవర్గ ఉమ్మడి అభ్యర్థి కోళ్ళ లలిత కుమారి అన్నారు. అలాగే రానున్న 2024 సార్వత్రిక ఎన్నికల్లో సైకిల్ గుర్తుపై ఓటు వేసి ఎమ్మెల్యే అభ్యర్థి నైన నన్ను,ఎంపీ అభ్యర్థైన శ్రీ భరత్‌ని అత్యధిక ఓట్ల మెజారిటీతో గెలిపించి ఆదరించండి అభివృద్ధి అంటే ఏమిటో చేసి చూపిస్తామని అన్నారు.మండలంలోని ముకుందపురం,ఓబులయ్య పాలెం,పాటూరు గ్రామాలలో ఆదివారం ఉదయం శంఖారావం,సూపర్ సిక్స్ కార్యక్రమాలను నిర్వహించారు.ముందుగా ముకుందపురం గ్రామంలో గడపగడపకు వెళ్లి తెలుగుదేశం పార్టీ హయాంలో చేసిన అభివృద్ధిని,సార్వత్రిక ఎన్నికల తెలుగుదేశం మేనిఫెస్టోను ప్రజలకు వివరించారు. ముకుందపురం గ్రామానికి అమెరికా ఎమ్మెల్యే ఏమి చేశారని ప్రజలను అడిగారు.తాను ఎమ్మెల్యేగా ఉన్న కాలంలో 1.50 కోట్లకి పైగా నిధులు ఇచ్చానని ఒక్కసారి ప్రజలకు గుర్తు చేశారు.ఒక్క ఛాన్స్ అని చెప్పి జగన్ ప్రభుత్వం రాష్ట్రాన్ని అల్లకల్లోలం చేసిందని,మళ్లీ మాయ మాటలు నమ్మి మోసపోవద్దని ప్రజలకు వివరించారు.సైకో ప్రభుత్వాన్ని గద్దె దించి,చంద్రన్న ప్రభుత్వాన్ని గెలిపించాలని కోరారు. అలాగే సాయంత్రం ఓబులయ్య పాలెం,పాటూరు గ్రామాల లో,ప్రతి ఇంటికి తిరిగి బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారంటీ, సూపర్ సిక్స్ పథకాలను ప్రజలకు వివరించారు.తెలుగుదేశం ప్రభుత్వాన్ని అత్యధిక మెజార్టీతో గెలిపించి రాష్ట్రాన్ని కాపాడుకోవాలన్నారు.ఎన్నికల సమయంలో గ్రామాల్లో దొంగలు తిరుగుతారని ఎవరు వారి మాయ మాటలను నమ్మి మోసపోవద్దని హితవు పలికారు.ఈ కార్యక్రమంలో శృంగవరపుకోట నియోజకవర్గ జనసేన ఇన్చార్జి ఒబ్బిన సత్యనారాయణ, మండల పార్టీ ఉపాధ్యక్షుడు పోతల వెంకటరమణ,మండల పార్టీ ప్రధాన కార్యదర్శి కొట్యాడ రమణమూర్తి, మాజీ ఎంపీపీ దాసరి లక్ష్మి,ఓబులయ్య పాలెం మాజీ సర్పంచ్ తెదేపా సీనియర్ నాయకులు దివదారి అప్పల నారాయణ, జామి అప్పలనాయుడు, కాసాపేట గ్రామ సర్పంచ్ కోళ్ళ భూపాల్ నాయుడు,గుంటపల్లి దేముడు నాయుడు, బోజంకి మహేష్, నిరిజోగి అమ్మతల్లి నాయుడు, చల్ల వెంకటరావు,గోకాడ నాగభూషణం, ఏడువాక రామకృష్ణ,గొర్రెపోటు రాము,కరకవలస సూర్యం,టిఎన్ఎస్ఎఫ్ యువకులు సంజీవ నాయుడు,శేఖర్,తదితరులు పాల్గొన్నారు.

చీపురుపల్లి టికెట్ తనకే కేటాయిస్తారని ప్రగాఢ నమ్మకం

- వైసిపి కుటుంబాలు సైతం ఆదరించేలా కష్టపడ్డాను
- పున: పరిశీలనపై నమ్మకం - కిమిడి నాగార్జున

విశాలాంధ్ర-చీపురుపల్లి: చీపురుపల్లి అసెంబ్లీ సీట్ నాకే ఇస్తారని ఆశిస్తున్నానని విజయనగరం జిల్లా టీడీపి అధ్యక్షులు కిమిడి నాగార్జున అన్నారు. చీపురుపల్లి లో ఆదివారం కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నాగార్జున మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ ఆఖరి లిస్ట్ ఇచ్చిన తర్వాత చీపురుపల్లిలో నిరాశ నిస్పృహలు వచ్చిన మాట వాస్తవం అన్నారు. ప్రజల నుంచి వచ్చిన స్పందన ఏంటి అనేది కూడా చూస్తా ఉన్నాం. కొన్ని ప్రతిస్పందనలు గుండెకి హత్తుకున్నాయి. నాగార్జున అనే వ్యక్తి చీపురుపల్లి నియోజకవర్గం కాదు ఈ ఏడు నియోజకవర్గాలు కాదు. ఈ రెండు జిల్లాల్లో కూడా ఎంతమంది గుండెల్లో ఉన్నారని నాకు కూడా ఈ సంఘటన జరిగిన తరువాత తెలుస్తోంది. ఎంతోమంది ఫోన్ చేసి మీరు చాలా కష్టపడ్డారు మీకు మంచి భవిష్యత్తు ఉంది అని చెప్పారు. మీకు సీటు రావాలని భగవంతుని ప్రార్థిస్తున్నాం అని కూడా చెప్పారు. అదే రకంగా దేశ విదేశాల్లో ఉన్న కొంతమంది తెలుగు వాళ్ళు కూడా సోషల్ మీడియాలో రకరకాల మెసేజ్లు సపోర్ట్ చేస్తూ పంపిస్తున్నట్టు చెప్పారు. ముఖ్యంగా నిన్న విజయనగరం పట్టణం నుంచి ఒక మహిళ ఫోన్ చేసి బాబు నీ నెంబర్ ఎవరి దగ్గర తీసుకుని మాట్లాడేస్తున్నాను. నా పిల్లవాడికే నా కుర్రవాడికే గనక ఇంత కష్టం వచ్చిందంటే నేను ఎంత బాధ పడతాను అని చెప్పి నా కళ్ళల్లో నీరు వచ్చాయి అందుకోసమే ఫోన్ చేశాను అని చెప్పి ఆమె కూడా ధైర్యం చెప్పడం జరిగింది. అదే రకంగా దెందులూరు నుంచి ఒక జనసేన పార్టీకి చెందిన ఒక మహిళ కూడా ఫోన్ చేసి మీ వీడియో చూశాము మీ వీడియో చూస్తే నా సొంత కొడుకు లాగా అనిపించి నాకు బాధ వచ్చి ఫోన్ చేయడం చేశాను అని చెప్పడం జరిగింది. జనాల్లో ఇంత ప్రతిస్పందన వచ్చింది అంటే నాలుగు సంవత్సరాల పది నెలలుగా క్షేత్రస్థాయిలో నేను ఎంత కష్టపడ్డాను అన్నది ఒక నిర్వచనం. ఇదంతా కూడా ఎంతమంది గుండెల్ని నేను తాకాను అన్నది నాకు చాలా సంతోషకరం. బొత్స సత్యనారాయణ ఉన్న నియోజకవర్గంలో ఏ రకమైన రాజకీయం చేస్తే ప్రజలందరూ మనల్ని అభిమానిస్తారు అని గుర్తించి దానికి తగ్గట్టుగానే ప్రతి ఇంట్లోనే నాగార్జున అనే వ్యక్తి అంటే ఏంటనే తెలుసుకునే రాజకీయం చేయడం అనేది జరిగింది. మరి ఈ విషయాలన్నీ కూడా ఒక ఎత్తైతే నిన్న నారా లోకేష్ గారు ఆఫీస్ నుంచి ఫోన్ రావడం అనేది జరిగింది. మీటింగ్ కోసం అక్కడికి రమ్మని చెప్పడం జరిగింది.మా కార్యకర్తలు, నాయకులు అందరితో కూడా ఇదే విషయం చర్చించడం జరిగింది. నారా లోకేష్ దగ్గరికి వెళ్లి ఇక్కడున్న వాస్తవ పరిస్థితులు ఏంటి అనేది తెలియజేస్తాం. అదేరకంగా చీపురుపల్లి సీటు గురించి పునరాలోచించమని చెబుతూ చీపురుపల్లి సీటు మనకే తిరిగి రాబోతుంది అన్న నమ్మకం కూడా నాలో ఉందని అన్నారు. కార్యక్రమంలో నాలుగు మండలాలు నాయకులు రౌతు కాము నాయుడు, పైల బలరాం, తాడ్డే సన్యాసినాయుడు, దన్నాన రామచంద్రుడు, సారేపాక సురేష్ బాబు, మండల చంటి,మహంతి రమణ మూర్తి, మహంతి అప్పలనాయుడు, అరతి సాహు, శనపతి శ్రీనివాసరావు, బూటు శ్రీను, సారిక మోహన్, మణికంత, నానిరాజు, పిన్నింటి సన్యాసి నాయుడు తదితరులు పాల్గొన్నారు.

23, 25వ డివిజన్లలో ఇంటింటి ప్రచారం

విశాలాంధ్ర-విజయనగరం అర్బన్ : విజయనగరం పట్టణం 23, 25వ డివిజన్ ల పరిధిలో గల గంటస్థంభం దగ్గర గల కూరగాయల మార్కెట్ మరియు పి.డబ్ల్యూ. మార్కెట్ నందు ఆదివారం తెలుగుదేశం-జనసేన-బీజేపీ కూటమి విజయనగరం శాసనసభ ఉమ్మడి అభ్యర్థి, నియోజకవర్గ ఇంచార్జ్ పూసపాటి అదితి విజయలక్ష్మి గజపతి రాజు ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్లో గల వ్యాపారుల సమస్యలను తెలుసుకున్నారు. అనంతరం ఆమె మాట్లాడుతూ తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో ప్రభుత్వ వైద్యశాలకు అధునాతన సౌకర్యాలు కల్పించారని, పట్టణంలో 12 రోడ్లకు అనుమతి తెచ్చి 8 పూర్తి చేశామని, మిగిలిన నాలుగు రోడ్లను కూడా ఈ వైకాపా ప్రభుత్వం 5ఏళ్లలో కనీసం పూర్తిచేయలేకపోయిందన్నారు. తోటపల్లి నాగావళి నది నుండి విజయనగరానికి నీరు తీసుకువచ్చేందుకు గడ్డిగెడ్డ రిజర్వాయర్ ద్వారా చంపావతికి నదిని అనుసంధానం చేయడం జరిగిందని. ఈ వైసీపీ ప్రభుత్వం వచ్చిన తరువాత కేవలం షో వర్క్ లకే పరిమితం అయ్యారన్నారు. జగన్ రెడ్డి మళ్ళీ ముఖ్యమంత్రి అయితే మహిళలు బయట అడుగుపెట్టలేరని, రాష్ట్రం మరియు నియోజకవర్గం అభివృద్ధి చెందాలంటే తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావాలని అందుకు మీరు సైకిల్ గుర్తుపై ఓటు వేసి నన్ను ఎమ్మెల్యేగా, కలిశెట్టి అప్పలనాయుడుని ఎంపిగా నారా చంద్రబాబు నాయుడు ని ముఖ్యమంత్రిని చేయాలని కోరారు.

ప్రజాస్వామ్యాన్ని కాపాడాలి

విశాలాంధ్ర-విజయనగరం టౌన్: ఎన్నికల్లో ధన ప్రవాహాన్ని తిప్పికొట్టాలి అనే నినాదాన్ని ప్రజల్లోకి తీసుకెళ్ళడమే జై భారత్ సంస్థ ముఖ్య ఉద్దేశ్యం అని సంస్థ రాష్ట్ర ప్రధానకార్యదర్శి కదిజ్ఞాని జీవి రమణ వెల్లడించారు. విజయనగరం ప్రెస్ క్లబ్ లో ఆదివారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ జైభారత్ జస్ట్ ఓట్ ఆంధ్రదేశ్ క్యాంపెయిన్ రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించి ప్రజలకు అవగాహన కల్పిస్తున్నామన్నారు. స్వేచ్ఛాయుత ఎన్నికలు జరిగినప్పుడే దేశం కోసం ప్రాణాలర్పించిన అమరవీరుల త్యాగానికి విలువ ఉంటుందని స్పష్టం చేశారు. ధనానికి మద్యానికి ఓటు హక్కును అమ్ముకోవడం వల్ల ప్రశ్నించే హక్కును కోల్పోతున్నారని పేర్కొన్నారు. ఖదిజ్ఞాని రాఘవధాస్ మాట్లాడుతూ.. నిజాయితీగా ఉన్నపుడే హక్కులు సాధించుకోగలమని, ఎన్నికల్లో ప్రలోభాల పర్వమే కీలకంగా మారిందని అసంతృప్తి వ్యక్తం చేశారు. ఖర్చు చేయగలిగే సామర్థ్యం ఆధారంగానే పార్టీలు కూడా అభ్యర్థులకు టికెట్లు కేటాయిస్తున్నాయని, ప్రజాస్వామ్యానికి ఇది ప్రమాదమని తెలిపారు. త్రిమూర్తులు మాట్లాడుతూ... పారదర్శకంగా జరగాల్సిన ఎన్నికలను కులం 70 శాసిస్తున్నాయని పేర్కొన్నారు. అట్టడుగు వర్గాలకు చెందిన ఎంతోమంది మేధస్సు, నాయకత్వ లక్షణాలు, ప్రజలకు మేలు చేయాలనే ఉన్నత లక్ష్యాలు ఉన్నప్పటికీ ప్రస్తుత రోజుల్లో ఎన్నికల్లో పోటీ చేయలేని పరిస్థితులు నెలకొన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. అనంతరం జస్ట్ ఓట్ క్యాపెంన్ పోస్టర్లు ఆవిష్కరణ చేయడం జరిగింది. ఈకార్యక్రమంలో జస్ట్ ఓట్ కమిటీ రాష్ట్ర సభ్యులు నాగభూషణరావు. పొన్నాల. సోమేశ్వరరావు జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి బేబినాయన ఆధ్వర్యంలో 30 కుటుంబాలు టిడిపిలో చేరిక

విశాలాంధ్ర-బొబ్బిలి: నియోజకవర్గ పరిధి రామభద్ర పురం మండలం మామిడివలస గ్రామానికి సంబంధించి 30 కుటుంబాలు ఆ గ్రామ ఎంపీటీసీ సభ్యులు మడక.తిరుపతి నాయుడు ఆధ్వర్యంలో ప్రస్తుత వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నుండి తెలుగుదేశం పార్టీలోకి మండల పార్టీ అధ్యక్షుడు కరణం భాస్కరరావు తో కలిసి ఆదివారం రాజా ప్యాలెస్‌లో నియోజకవర్గం తెలుగుదేశం- జనసేన- బిజెపి పార్టీల ఉమ్మడి ఎమ్మెల్యే ఆర్వి ఎస్ కే కే రంగారావు బేబినాయన (బేబీ నాయన) సమక్షంలో తెలుగుదేశంపార్టీ లో చేరారు. పార్టీలో చేరిన వారికి బేబినాయన తెలుగుదేశంపార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. వాక.పాపినాయుడు కుండలీ శ్వర సన్యాసమ్మ పొట్నూరు సత్యనారాయణ కోల పరిసి నాయుడు, చల్ల చిన్నరాము, బొబ్బిలి పెంటంనాయుడు, బోను ఉమామహేశ్వరరావు, నడుకూరు అప్పలనాయుడు, మతాల.తిరుపతిరావు, బొబ్బిలి రమేష, పైడితల్లమ్మ, నడుకూరు అక్కునాయుడు, బొబ్బిలి ఈశ్వరరావు తదితరులు పార్టీలో చేరారు. ఈ సందర్భంగా టిడిపి జనసేన బిజెపి ఉమ్మడి అభ్యర్థి బేబినాయన మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు ను ఎమ్మెల్యేగా తనను అధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. అందుకు పార్టీలో చేరిన ప్రతి కార్యకర్త పార్టీ గెలుపు కృషి చేయాలని కోరారు.

రెండు రోజుల్లో భవిష్యత్తు ప్రణాళిక ప్రకటిస్తా !

అభిమానులు కార్యకర్తలు నాయకుల సూచనలు సలహాలు మేరకే నడుచుకుంటా..

కార్యకర్తల ఆత్మీయ సమావేశంలో కిమిడి నాగార్జున

విశాలాంధ్ర-చీపురుపల్లి : గత నాలుగు సంవత్సరాల పది నెలల కాలంలో చీపురుపల్లి నియోజకవర్గంలో గల అన్ని గ్రామాలలో చేస్తున్న పర్యటనలో భాగంగా కార్యకర్తల నుంచి వస్తున్నటువంటి స్పందన నన్ను ఈ స్థాయికి వరకు తీసుకువచ్చిందని తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షుడు చీపురుపల్లి నియోజకవర్గ ఇన్చార్జ్ నాగార్జున అన్నారు. శనివారం తలనవాసం వద్ద నాలుగు మండలాల నుంచి తరలివచ్చినటువంటి కార్యకర్తలు ద్వితీయ నాయకులు జరిగిన ఆత్మీయ సమావేశంలో ఆయన పాల్గొని ప్రసంగించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పర్యటనల్లో భాగంగా బల్లె పువ్వు తెలుపు నాగార్జున గెలుపు అనే యువత పిలుపు తనను కట్టిపడేసిందని అన్నారు. చీపురుపల్లి నియోజకవర్గంలో బొత్స సత్యనారాయణ, విజయనగరం జిల్లా పరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు విజయనగరం పార్లమెంట్ సభ్యులు బెల్లం చంద్రశేఖర్‌లతో సమఉజ్జిగా ఢీకొంటూ ప్రతిపక్ష పార్టీలో ప్రజలకు తెలుగుదేశం పార్టీ కార్యకర్తలకు అండగా నిలిచాను అన్నారు. అధికార పార్టీ నాయకుల నాయకులు ఒత్తిడీలు ప్రలోభాలు తప్పుడు కేసులు బెదిరింపుల నుండి కార్యకర్తలకు దన్నుగా నిలిచానని ఆయన అన్నారు. చీపురుపల్లి నియోజకవర్గం లో ముగ్గురు ఉద్దండలో నుండి తెలుగుదేశం పార్టీని పటిష్టపరుచుకుంటూ కాపాడుకుంటూ వచ్చాను అన్నారు. నియోజకవర్గంలో ఏ మారుమల గ్రామాలకు వెళ్లిన ఆప్యాయంగా నాగార్జున అన్న అని పిలిచేటటువంటి యువత నీ సంపాదించుకున్నానని ఆయన గుర్తు చేశారు. చీపురుపల్లి నియోజకవర్గం లో పోటీ చేసే విషయంపై తెలుగుదేశం పార్టీ టికెట్ పై రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జాతీయ కార్యదర్శి నారా లోకేష్ వద్ద తేల్చుకుంటామని ఆయన అన్నారు. చంద్రబాబు నాయుడుతో కలిసి వచ్చిన తర్వాత భవిష్యత్తు కార్యాచరణ ప్రకటిస్తానని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో గరివిడి చీపురుపల్లి మెరకముడిదాం గుర్ల మండల పార్టీ అధ్యక్షులు రౌతు కాము నాయుడు తాడే సన్యాసినాయుడు వెన్నె సన్యాసినాయుడుపైలా బలరాం. దన్నాన రామచంద్రుడు గణపతి శ్రీనివాసరావు దన్నాన సూరపు నాయుడు ఆరతి సాహూ చీపురుపల్లి గరివిడి మెరకముడిగం గొర్ల మండలాల ద్వితీయ నాయకులు గ్రామస్థాయి నాయకులు మాజీ సర్పంచులు ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.

పేదవారిపై చంద్రబాబు అక్రోషం బట్టబయలు

వైసిపి ట్రేడ్ యూనియన్ జిల్లా అధ్యక్షులు రామారావు

విశాలాంధ్ర-నెల్లిమర్ల: పేదవారిపై చంద్రబాబు అక్రోషం బయటపడిందని వైసిపి ట్రేడ్ యూనియన్ జిల్లా అధ్యక్షులు సముద్రపు రామారావు వెల్లడించారు. నెల్లిమర్లలో ఆదివారం మధ్యాహ్నం ఆయన విలేకరులతో మాట్లాడారు. అనంతపురం జిల్లా సింగనమల నియోజకవర్గం వైసిపి అభ్యర్థిని టిప్పర్ డ్రైవర్ అని చంద్రబాబు అవహేళన చేయడం హేయమైన చర్యని అన్నారు. చంద్రబాబు వ్యాఖ్యలతో పేదలపై ఎంత ప్రేమ ఉందో బయటపడిందని చెప్పారు. టిప్పర్ డ్రైవర్ ని జగన్మోహన్ రెడ్డి అసెంబ్లీకి పంపడం తప్పా అని ప్రశ్నించారు. సింగనమల వైసిపి అభ్యర్థి వీరాంజనేయులు దళితుడు కాబట్టే చంద్రబాబు అవహేళన చేశారని అని గతంలో దళితులుగా ఎవరైనా పుట్టాలని కోరుకుంటారా అని చెప్పారని వెల్లడించారు. రాష్ట్రంలో అత్యధిక శాతం మందికి అగ్రకులస్తులకి, ధనికులకి చంద్రబాబు సీట్లు కేటాయించారని చెప్పారు. విలేకరుల సమావేశంలో వైఎస్ఆర్ ట్రేడ్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి దవళ లక్ష్మణరావు, మాత సంధ్య, సముద్రపు సత్తి బాబు, మాత రామారావు, నల్లి శివప్రసాద్ పాల్గొన్నారు.

నేడు భీమసింగిలో మండల టీడీపీ సమావేశం

విశాలాంధ్ర-జామి: మండలంలోని గజపతినగరం నియోజకవర్గ పరిదిలో 12 పంచాయతీలకు సంభందించి మండల పార్టీ ముఖ్య సమావేశంను సోమవారం నిర్వహించనున్నట్లు మండల పార్టీ అధ్యక్షుడు పోలిపర్తి స్వామినాయుడు, ప్రధాన కార్యదర్శి దనియాల పైడిరాజులు తెలిపారు. భీమసింగిలోని శ్రీముత్యాలమ్మ కళ్యాణ మండపంలో ఏర్పాటుచేసే ఈ సమావేశానికి గజపతినగరం ఉమ్మడి అభ్యర్థి కొండపల్లి శ్రీనివాస్ ముఖ్యఅతిథిగా హాజరవుతారన్నారు. ఉదయం 10గటంలకు మావేశం ప్రారంభమవుతుందని, ఈసమావేశానికి 12 పంచాయతీలకు చెందిన నేతలు, కార్యకర్తలు భారీ స్థాయిలో హాజరుకావాలని పిలుపునిచ్చారు.

ఆస్తిపన్ను వసూలులో ప్రథమం స్థానం



విశాలాంధ్ర-నెల్లిమర్ల: ఆస్తిపన్ను వసూలు లో నెల్లిమర్ల నగరపంచాయతీ రాష్ట్రస్థాయి లో ప్రథమస్థానంలో నిలిచిందని కమిషనర్ పి బాలాజీప్రసాద్ వెల్లడించారు. ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడారు. 2023-24 ఆర్థిక సంవత్సరానికి గాను ఆస్తిపన్నుకి సంబంధించి రూ.128 లక్షలుగాని రూ.126 లక్షలు వసూలు చేసినట్లు చెప్పారు. 98.50 శాతం ఆస్తిపన్ను వసూలు చేసినట్లు చెప్పారు. ఆస్తిపన్ను వసూలకు సహకరించిన మేనేజర్ విశ్వేరరావు, ఇతర సిబ్బందిని కమిషనర్ అభినందించారు.